క్లుప్తంగా

తహసీల్దార్‌గా సత్య సులోచన


సత్య సులోచన

గంగవరం: గంగవరం తహసీల్దార్‌గా సత్య సులోచన శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన ఎం.శ్రీమన్నారాయణను రంపచోడవరం సబ్ కలెక్టర్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బదిలీ చేసినట్టు కలెక్టర్ విజయసునీత ఉత్తర్వులు జారీ చేశారు.

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి


పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న టీచర్లు, విద్యార్థులు

రాజవొమ్మంగి: మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తమిళం మాట్లాడే మద్రాసు ప్రెసిడెన్సీ నుంచి తెలుగు మాట్లాడే వారి కోసం ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకు స్వాతంత్ర్య సమరయోధుడు పొట్టి శ్రీరాములు కృషి మరువలేనిదన్నారు. కార్యక్రమంలో భాగంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పశువ్యాధులపై అప్రమత్తం


కులుపాడులో మేకలకు టీకా వేస్తున్న సిబ్బంది

హుకుంపేట: మండలంలోని కులపాడు, కంగారుపుట్టు గ్రామంలో 1962 సంచార పశు వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీకేఈఎంఆర్ఐ ప్రోగ్రామ్ డైరెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ పశువ్యాధులపై రైతులు అవగాహన కలిగి ఉండాలన్నారు. పశువులకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా 1962 నంబర్‌కు సమాచారం అందిస్తే సిబ్బంది వచ్చి వైద్య సేవలందిస్తారన్నారు. పశు వైద్యాధికారి సాయి ప్రశాంతి, వైద్య సిబ్బంది సాయి తేజ, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

సంత ఆశీలు వేలంపాట


పత్రాన్ని అందజేస్తున్న సర్పంచ్ పూర్ణిమ, ఈవోపీఆర్డీ అప్పలరాజు

హుకుంపేట: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో సంత ఆశీలు వేలంపాట శనివారం జరిగింది. స్థానికుడు కాసుల గోవిందరావు అనే వ్యక్తి రూ.1.20లక్షలకు వేలం దక్కించుకున్నట్టు సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ చెప్పారు. ఆమె మాట్లాడుతూ ప్రతి శనివారం జరిగే వారపు సంతలో దుకాణాల వ్యాపారుల నుంచి ఆశీలు వసూలు చేసి పారిశుధ్యం, ఇతరత్రా సదుపాయాల కల్పించాలని కోరారు. ఈవోపీఆర్డీ అప్పలరాజు, పంచాయతీ కార్యదర్శి సాగర్, వార్డు సభ్యులు వెంకట్, వేలంపాటదారులు గోవిందరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

చింతపల్లిరూరల్: అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, చింతపల్లి ఏఎస్పీ ప్రతాప్ శివకిశోర్ సహకారంతో పోలీసు శాఖ మండలంలో బలపం పంచాయతీ కొరుకొండ గ్రామంలో 'యువహో'కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. యువత వ్యసనాలు, అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సీఐ రమేష్ అన్నారు. కార్యక్రమంలో భాగంగా వాలీబాల్ పోటీలు నిర్వహించి మొదటి బహుమతిగా రూ.15వేలు, రెండవ బహుమతి రూ.10వేలు, మూడవ బహుమతి రూ.5వేలను అందజేశారు. అనంతరం వైద్య శిబిరం నిర్వహించి రోగులకు వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ గిరిజన యువత ఉన్నత విద్య అభ్యసించి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఎస్ఐలు అరుణ్‌కిరణ్, వెంకటరమణ, సర్పంచ్ రమేష్‌నాయుడు, ఎంపీటీసీ బాబూరావు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం


వేంగడ గ్రామంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు


బొండం గ్రామంలో స్థానికులకు పథకాలపై అవగాహన కల్పిస్తున్న నాయకులు శెట్టి అప్పాలు, లక్ష్మణ్‌కుమార్

అరకులోయ రూరల్: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని మండల మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్, నాయకులు శెట్టి అప్పాలు చెప్పారు. మండలంలో శనివారం బొండం పంచాయతీలోని పలు గ్రామాల్లో వారు శనివారం విస్తృతంగా పర్యటించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై స్థానికులకు అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంతోనే అర్హులందరికీ సంక్షేమ పథకలు చేరుతాయన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. అరకు నియోజకవర్గంలో రేగం మత్స్యలింగంను ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలని, ఇందుకోసం పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఎంపీటీసీ సభ్యులు రాంచందర్, నాయకులు గాసీ, సుంద్ర, మోహన్, రామ్మూర్తి, ఏలేష్ తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి:మండలంలోని వేంగడ, పైనంపాడు పంచాయతీలోని పలు గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు రేగబోయిన స్వామి ఆధ్వర్యంలోని మేము సిద్ధం..మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులకు పభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ప్రధాన కార్యదర్శి డానియేలు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూర్యనారాయణ, గండన్న, సర్పంచ్‌లు సీమ, సన్యాసిరావు, కన్వీనర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండలంలోని రంగశీల పంచాయతీ కేంద్రంతో పాటు టిటింగ్‌వలస, బలోర్డ, నందివలస, ఇరుకువల తదితర గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి రామకృష్ణతో కలిసి నాయకులు పర్యటించారు. పథకాలపై అవగాహన కల్పించారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సింహాచలం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కొండలరావు, ఎంపీటీసీ సభ్యురాలు సుశీల, నాయకులు ధర్మయ్యదొర, మత్స్యలింగం మహేష్, వెంకట్, శీను తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండంలో వంజరి-1 సచివాలయం పరిధిలో చింతలపాడు, మూలగరువు, కారేబాద, డొంబోరుపాడు గ్రామాల్లో శనివారం మేము సిద్ధం...మా బూత్ సిద్ధం కార్యక్రమం నిర్వహించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంట్, అసెంబ్లీ స్థానాల వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని నాయకుడు వంజరి శ్రీనివాస్‌నాయుడు పిలుపునిచ్చారు. నాయకులు అప్పారావు, పశురాం, రాంబాబు, అప్పలనాయుడు, రాంనాయుడు, మల్లన్న, రామూర్తి, తదితరలు పాల్గొన్నారు

చింతపల్లిరూరల్: వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య అన్నారు. మండలంలో బెన్నవరం పంచాయతీ గొచ్చపల్లి గ్రామంలో మేము సిద్ధం..మా బూత్ సిద్ధం అనే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఆయన మాట్లాడుతూ శివారు గ్రామాలకు సైతం మౌలిక సదుపాయల కల్పనతో పాటు అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగనన్నదేనన్నారు. పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థిని మత్స్యరాస విశ్వేశ్వరరాజుని ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించడం హర్షణీయమన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల కన్వీనర్ పాంగి గణబాబు, నాయకులు కృష్ణారావు, బొజ్జన్న, రాజారావు తదితరులు పాల్గొన్నారు.


రంగశీలలో పర్యటిస్తున్న నాయకులు


చింతలపాడులో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు


గొచ్చపల్లిలో గ్రామస్తులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న జెడ్పీటీసీ బాలయ్య

అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు


బందపాలంలో గ్రామస్తులకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్న వైఎస్సార్‌సీపీ పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు

- పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు

పాడేరు: రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల పేద ప్రజలకు నవరత్నాల పథకాల ద్వారా సంక్షేమ పథకాలు అందించారని పాడేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు. పాడేరు మండలం వనుగుపల్లి పంచాయతీ బంధపాలం, కరకపుట్టు గ్రామాల్లో శనివారం ఆయన విస్తృతంగా పర్యటించి, స్థానికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. పార్టీల కతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డియేనన్నారు. జగనన్న ప్రభుత్వంలో మన్య ప్రాంతం ఎన్నడు లేని విధంగా అభివృద్ధి చెందిందని, శివారు గ్రామాలకు సైతం రహదారుల నిర్మాణం జరిగిందని, వలంటీర్, గ్రామ సచివాలయ వ్యవస్థతో ఇంటి వద్దకే అన్ని పథకాలు చేరుతున్నాయన్నారు. గ్రామస్తులకు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు, ఏఎంసీ చైర్మన్ కూతంగి సూరిబాబు, రాష్ట ఎస్టీ సెల్ సంయుక్త కార్యదర్శులు కిల్లు కోటిబాబు నాయుడు, కూడ సురేష్‌కుమార్, జిల్లా పీఆర్ విభాగ అధ్యక్షుడు గబ్బాడి చిట్టిబాబు, మండల సర్పంచ్‌ల ఫోరం అద్యక్షుడు వనుగు బసవన్న దొర, సర్పంచ్ పాంగి ఆనంద్, ఎంపీటీసీ సభ్యుడు నరసింహమూర్తి, నాయకులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు విశ్వేశ్వరరాజు పర్యటన

కొయ్యూరు: వైఎస్సార్‌సీపీ పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు ఆదివారం కొయ్యూరులో పర్యటిస్తున్నట్టు మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు చెప్పారు. ఎంపీటీసీలు, జెడ్పీటీసీ, సర్పంచ్‌లు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, పార్టీ శ్రేణులు తరలిరావాలని కోరారు.

పిచ్చికుక్క స్వైర విహారం


పిచ్చికుక్క దాడిలో గాయపడిన విద్యార్థిని

రాజవొమ్మంగి: మండల కేంద్రం రాజవొమ్మంగిలో శనివారం పిచ్చి కుక్క స్వైర విహారం చేసి నలుగురు విద్యార్థులను గాయపరచింది. స్థానిక బీసీ వసతి గృహం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థినులు గాయపడ్డారు. గాయపడిన వారిలో పి.షణ్ముఖ గాయత్రి, కె.భువనేశ్వరి, ఈగల కీర్తి, సోమిరెడ్డి దేవాని ఉన్నారు. అలాగే మరో ముగ్గురు గ్రామస్తులను కుక్క తీవ్రంగా గాయపరచగా స్థానిక పీహెచ్‌సీలో చికిత్స పొందారు. గ్రామంలో పిచ్చికుక్కల బెడద నుంచి రక్షించాలని స్థానికులు కోరుతున్నారు.

గ్రామాల అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం


బోదుగుడలో రోడ్డు పనుల శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ ఉషారాణి, సర్పంచ్‌లు


తర్లాగూడలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న వైస్ ఎంపీపీ భాగ్యవతి


గూడ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ రాజుబాబు, నాయకులు


గుండ్రతిలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు


లిటిగుడలో తాగునీటి బోరు పనులను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

అరకులోయ రూరల్: మండలంలోని బస్కి పంచాయతీలోని బోదుగుడ జంక్షన్ నుంచి బస్కీ కేంద్రం నిర్మిస్తున్న రోడ్డు పనులకు ఎంపీపీ ఉషారాణి, సర్పంచ్‌లు పాడి రమేష్, జ్యోతిలు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమన్నారు. గ్రామస్తుల దశాబ్దాల రహదారి కల సాకారమైందన్నారు. వైస్ ఎంపీపీ రామన్న, పార్టీ యువజన విభాగ జిల్లా అధ్యక్షుడు కిరణ్‌కుమార్, మహిళ విభాగ జిల్లా అధికార ప్రతినిధి కొర్రా రాధిక, పీఆర్ డిఈ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.లిటిగుడ కాలనీలో రూ. 2లక్షలతో తాగునీటి బోరు నిర్మాణ పనులను ఎంపీటీసీ సభ్యులు శత్రుగున్, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్ శనివారం ప్రారంభించారు.

హుకుంపేట/ముంచంగిపుట్టు/మారేడుమిల్లి/గంగవరం/ఎటపాక: హుకుంపేట మండలంలోని గూడ నుంచి గుత్తులపుట్టు వరకు చేపట్టనున్న రోడ్డు పనులను ఎంపీపీ కూడా రాజుబాబు శనివారం ప్రారంభించారు. వాణిజ్య విభాగ జిల్లా అధ్యక్షుడు ఒంటుబు శామ్యేల్, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు విశ్వేశ్వరరావు, సర్పంచ్ కంబిడి సరోజిని, నాయకులు జ్ఞానప్రకాస్ పాల్గొన్నారు. ముంచంగిపుట్టు మండలంలోని వనుగుమ్మ పంచాయతీ తర్లాగూడలో రూ.5లక్షలతో చేపట్టనున్న రోడ్డు పనులకు వైస్ ఎంపీపీ భాగ్యవతి శంకుస్థాపన చేశారు. సర్పంచ్ మిల్కి, పాల్గొన్నారు.

మారేడుమిల్లి మండలంలోని గుండ్రతి నుంచి గుడిసె వరకు రోడ్డు పనులకు ఎంపీపీ సార్ల లలితకుమారి, జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాబాజీ బాబు, మండల కన్వీనర్ సత్యనారాయణరెడ్డి శంకుస్థాపన చేశారు.సర్పంచ్ వీరవల్లి జార్జిబాబు, ఉప సర్పంచ్ బొడ్డేటి వీరబాబు, నాయకులు డేనియల్ రాజు, బుల్లబ్బాయి రెడ్డి, సదానంద రావు, పండు, ప్రసంగి పాల్గొన్నారు. గంగవరం మండలంలోని జగ్గంపాలెం, జియ్యంపాలెలలో చేపట్టనున్న రోడ్డు పనులకు ఎంపీటీసీ సభ్యురాలు కుంజం పద్మావతి, సర్పంచ్ లీలావతి, ఉప సర్పంచ్ చోడి బుల్లాబ్బాయిదొర, మొల్లేరు సొసైటీ డైరెక్టర్ పండా సిద్దార్ధదొర శంకుస్థాపన చేశారు.నాయకలు శ్రీను, రాధాకృష్ణ, పాల్గొన్నారు. ఎటపాక మండలం పురుషోత్తపట్టణం పంచాయతీ కేంద్రం నుంచి ఎర్ర బోరు వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి జెడ్పీటీసీ సభ్యురాలు ఉబ్బా సుస్మిత, ఎంపీపీ కాక కామేశ్వరి, సర్పంచ్ మోసం శంకుస్థాపన చేశారు. సర్పంచ్‌లు సీతాలక్ష్మి , ఆదినారాయణ, ఎంపీటీసీ వెంకట్రామిరెడ్డి, ఉప సర్పంచ్‌లు శ్రీనివాసరెడ్డి, శశికుమార్ , నాయకులు వెంకట్,అవులూరి సత్యనారాయణ, నరసయ్య, నర్సింహారావు, రాము, కన్న తదితరులున్నారు.


జగ్గంపాలెంలో రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రజాప్రతినిధులు


పురుషోత్తపట్నంలో రహదారి పనులను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సుష్మిత

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై నివేదిక


మాట్లాడుతున్న తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో వీరసాయిబాబు, ఎస్ఐ అరుణ్‌కిరణ్


కొయ్యూరులో సమావేశానికి హాజరైన అధికారులు

చింతపల్లిరూరల్: ఎన్నికల్లో సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లపై నివేదిక అందజేయాలని తహసీల్దార్ టి.రామకృష్ణ అన్నారు. ఎంపీడీవో వీరసాయిబాబు, ఎస్ఐ అరుణ్‌కిరణ్ ఆధ్వర్యంలో సెక్టార్ అధికారులతో ఆయన శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ స్టేషన్లో మార్పులు, చేర్పులపై, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలింగ్ స్టేషన్లు వంటి వాటిపై ప్రత్యేక నివేదిక తయారు చేయాలని కోరారు. ప్రశాంతమైన వాతవరణంలో ఎన్నికల నిర్వాహణకు తీసుకోవాల్సిన అంశాలపై చర్చించినట్టు చెప్పారు.

కొయ్యూరు:ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతీ ఒక్కరు పాటించే విధంగా చూడాలని తహసీల్దార్ రాజేశ్వరరావు, ఎంపీడీవో లాలం సీతయ్య, సీఐ వెంకటరమణ కోరారు. ఎంపీడీవో కార్యాలయంలో శనివారం సచివాలయ సిబ్బంది, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఎన్నికల ప్రవర్తన నియమావళిపై సమాచారం అందజేయాలన్నారు.అంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరు నిర్లక్ష్యంగా ఉన్నా చర్యలు తప్పవన్నారు. ఎస్ఐలు రామకృష్ణ, లోకేష్‌కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

పోలింగ్ కేంద్రాల పరిశీలన


ఏజీకోడేరులోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న చింతూరు ఐటీడీఏ పీవో కావూరి చైతన్య

చింతూరు: పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత బూత్ ఆఫీసర్లు తగిన చర్యలు చేపట్టాలని చింతూరు ఐటీడీఏ పీవో కావూరి చైతన్య అన్నారు. చింతూరు మండల పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను శనివారం ఆయన ఎర్రంపేట ఎంపీయూపీఎస్ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు.అక్కడ ఏర్పాటు చేయవలసిన సదుపాయాలు గురించి సదరు సెక్టోరియల్ ఆఫీసర్లు, బీఎల్ఓలకు పలు సూచనలిచ్చారు. అలాగే దివ్యాంగ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం పోలింగ్ కేంద్రాల వద్ద తగిన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం చూటూరు, ఏజీకోడేరు, మల్లేతోట ఆశ్రమ పాఠశాలల్లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. తహసీల్దార్ నజీముల్లా షా, ఆర్ఐ దేవయ్య తదితరులున్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి


సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మహిళలు


లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

అరకులోయ టౌన్: అరకులోయ అనంతగిరి, డుంబ్రిగుడ మండలాల డ్వాక్రా సంఘ సభ్యులకు నాలుగో విడత వైఎస్సార్ చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ క్యాంపు కార్యాలయం ఆవరణలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో అరకులోయ మండలాలనికి చెందిన 2996 మంది లబ్ధిదారులకు రూ.5.62కోట్లు , అనంతగిరి మండలంలో 2730 మందికి రూ.5.12 కోట్లు, డుంబ్రిగుడ మండలనికి చెందిన 3,069 మందికి రూ.5.75 కోట్ల చెక్కులను వెలుగు సిబ్బంది లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా అరకులోయ, డుంబ్రిగుడ, జెడ్పిటీసీ సభ్యులు రోషిణి, జానకమ్మ, అరకు, డుంబ్రిగుడ ఎంపీపీలు ఉషారాణి, ఈశ్వరి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రమేష్, వైస్ ఎంపీపీలు రామన్న, ఆనంద్‌లు మాట్లాడుతూ అక్క చెల్లెమ్మలను ఆదుకోవాలని, వారు ఆర్థికాభివృద్ధి సాధించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ చేయూత అందిస్తున్నారన్నారు.దళారీ వ్యవస్థ లేకుండా నేరుగా డ్వాక్రా సంఘ సభ్యుల ఖాతాల్లోకి సొమ్ము చేస్తున్నారన్నారు. పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, జగనన్న గోరుముద్ద, రైతు భరోసా తదితర పథకాలు అందిస్తూ దేశానికి మార్గదర్శంగా సీఎం జగనన్న పాలన అందిస్తున్నారన్నారు. మరిన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి జరిగేందుకు రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి డ్వాక్రా సంఘ సభ్యులు క్షీరాభిషేకం చేసి, కృతజ్ఞతలు తెలిపారు. వెలుగు ఏరియా కో-ఆర్డినేటర్ శెట్టి కృష్ణారావు, ఏపీఎంలు అప్పయ్యమ్మ, సూరిబాబు, శ్రీరాములు, ఉన్నతి డీపీఏ రత్నకుమారి, నాయకులు సింహాచలం, కృష్ణారావు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహారావు, కో-ఆప్షన్ సభ్యుడు రహమ్‌తుల్లా, సీసీలు తదితరులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

విద్యార్థులకు స్టేషనరీ అందజేత



గౌరీదేవిపేట, పెదబయలులో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేస్తున్న దాతలు

గంగవరం/ఎటపాక/పెదబయలు: గంగవరం, ఎటపాక, పెదబయలు మండల్లాలోని యూటీఎఫ్, హోలీస్పిరిట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్షలు విద్యార్థులకు ఎగ్జామ్‌ప్యాడ్‌లు, ఇతరత్రా సామగ్రి అందజేశారు. పరీక్షలు బాగా రాయాలని ఆకాంక్షించారు. హెచ్‌ఎంలు ఝాన్సీహేస్సన్, రాంబాబు శ్రీశైలం, శేఖర్ పాల్గొన్నారు.

పది పరీక్షలకు సర్వం సిద్ధం


వీఆర్ పురంలో కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంఈవో లక్ష్మీనారాయణ


కూనవరంలో సెంటర్‌ను పరిశీలిస్తున్న ఎంఈవో బాలరాజు

కూనవరం/గంగవరం/వీఆర్ పురం/ఎటపాక/రాజవొమ్మంగి: ఈనెల 18 నుంచి జరగనున్న పదో తరగతి పరీక్షలకు యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేపట్టింది. పరీక్ష కేంద్రాలను ఎంఈవోలు పరిశీలించారు. కూనవరంలో 284 మంది, గంగవరంలో-320, వీఆర్ పురంలో-379, ఎటపాకలో 290 మంది పరీక్షలు రాయనున్నట్టు ఎంఈవోలు బాలరాజు, మల్లేశ్వర రావు, లక్ష్మీనారాయణ, ఏటీడబ్ల్యూ రమేష్ చెప్పారు.

రైతులకు అండగా ప్రభుత్వం

రాజవొమ్మంగి: మండలంలోని పలువురు రైతులు తమ సమస్యలపై వ్యవసాయాధికారి రమేష్‌నాయుడుకు వినతిపత్రం అందజేశారు. దీనిపై డీఎస్‌వో శ్యాం కుమార్‌కు ఏవో ఫోన్‌లో మాట్లాడగా ధాన్యం కొనుగోలుకు సంబంధిత సొమ్మును త్వరలో ఖాతాల్లో జమచేయనున్నట్టు చెప్పారు. రైతులకు అండగా ప్రభుత్వం నిలుస్తుందన్నారు.